చూడలేదనుకుంటున్నావ్.... ఇదా నీ వాడుతున్న నాటకం...."

సీత కంపించిపోతూ "నేనేమీ ఎరుగనండీ...."

"Shut up నాకుకళ్లు లేవనుకున్నావా? ఎక్కడ దాచావ్ నీ రంకుమగణ్ణి....ఊఁ ఈవేళతో మీ యిద్దరికి ఆయువు మూడింది."

బూట్లతో పెరట్లోకి ఒకటే పరుగు కామేశం పెరటడల్లా వెదకి బాత్ రూమ్‌లో టార్చివేశాడు. సూటువ్యక్తి హాల్లోకి ఒహటేపరుగు. కామేశం వెన్నాడుతూ "ఆగు సూటువాలా"

సూటువ్యక్తి తలవంచుకు నుంచున్నాడు.

"ఎన్నాళ్లనుంచి యీ నాటకం...."

"ఈవాళే రిహార్సల్స్ ప్రారంభం బావగారూ నమస్తే! సూటువ్యక్తి హేట్ తలనుంచి చేతికి తీసుకుంది.

"అఁ....నువ్వా....జానకీ....ఏమిటిదంతా" కామేశం తెల్లబోతూ కుర్చీలోకూలబడ్డాడు— "బావుందా బావగారూ....మీది నాటకం మాది అంతర్నాటకం. ఇందులో హీరో హీరోయిన్లు నేనూ, అక్కా....విలనోమరి కామేశం తలవంచుకు మాట్లాల్లేదు.

"అక్కా బావగార్కి వేడివేడి కాఫీతేవే.... పాపం పరుగులెత్తి అలసిపోయారు....బావా అక్కమీదంత కోపంవచ్చిందేం? నీ అడుగులకి మడుగులొత్తుతోందనా? ఎంత కోపం వచ్చింది అక్క నాటకంచూచి నీకు—కట్టుకొన్న భార్య పరాయిమగడితో మాట్లాడితే సహించలేవే? నీవేమో మీ విజయా దేవితో కులుకుతూ షికార్లూ, సినిమాలు వెలగబెడితే అక్కనోరుమూసు కూరుకోవాలి ఏం? అమె హృదయం ఎంత క్షోభిస్తుందో ఆలోచించావా? ఎందుకూ విజ్ఞానవంతుడివి. మల్లీ కబుర్ల పోగులా కథలు వ్రాస్తావ్ నిజాయితీ ఉట్టి పడిపోతూ. భార్యతో నిక్షేపంలా సంసారం సాగించక యీ చిన్న బుద్ధులేమిటి బావా? నీకు చెప్పేపాటిదాన్నా నేను? నిక్షేపంలాంటి సంసారం పాడుచేసుకుంటావా?....అక్కని 'కులట' అని ఎంత తేలిగ్గా అనేశావ్....ఛీ! పురుషజాతి నైజగుణం యిది. అసూయకి పుట్టిల్లు. స్వార్థానికి నిలయం...."

"ఆగు జానకీ ఆగు....రోజులు బాగాలేక తప్పుత్రోవ త్రొక్కిన మాట వాస్తవమే. నా సీతకి తీరని అన్యాయం చేశాను. అమె హృదయక్షోభ అర్థం చేసుకోలేక పోయాను.... కాని ఆ భగవంతుడు మనపాలిట వున్నాడు. నిన్ననే ఆ విజయను బీచీలో చూశా మా అఫీస్ క్యాషియర్‌తో సరస సల్లాపాలు సాగిస్తోంది. ఈవేళ అఫీసులో నిలదీసి అడిగేసర్కి, వాదోపవాదాలు పెరిగాయి. తత్ఫలితంగా ఆమె తన ఉద్యోగాన్కి రాజీనామాకూడా యిచ్చింది"

"అయ్యయ్యో పాపం....అక్కా విన్నావే బావగారి Ladf love I aom srry లేడీ టైపిస్ట్ రెజిగ్నేషన్ యిచ్చిందట..."

"అయ్యోపాపం!" అంటూ సీత కామేశంకి కాఫీగ్లాస్ అందిచ్చింది ముసి ముసి నవ్వులతో.

"Thanks సీతా" కామేశం కాఫీ సిప్ చేయడం మొదలెట్టాడు.

"చూశావా బావా నీ వంటే అక్కకెంత ప్రేమో! కాఫీ నీకిచ్చిందిగాని, తనకి చెల్లెల్నయినా నా కిచ్చిందిగాదు."

"నేనొచ్చేముందు యిద్దరూ సేవిస్తున్నారుగా...."

"నేనెక్కడ త్రాగానుబావా అక్కా ఆ సూటువాలా త్రాగారు."

"పోవే నీ వేళాకోళం నువ్వున్నూ కావలస్తే మళ్లా యిస్తారా నీవూ అలసిపోయావుగా పరుగులెత్తి."

"చూశావ్ బావా అక్క నిన్నెలా సపోర్టు చేస్తోందో! ఎంతయినా భార్యా భర్తలుగదూ నేనే ప....రా....యి...."

"అబ్బే ఎంతమాట....పరాయి దానివెలా అవుతావు జానకీ. ఆ అక్కకి చెల్లివి యీ బావకి మ....ర....ద....లువి."

"ఓ అలాగా బావా ఆ Lady Typist వేకెన్సీలోనన్ను వెయ్యరాదూ."

"తప్పకుండా...."

"కొంపతీసి నన్ను 'విజయ' అనుకొని"

"ఏయ్ జానకి మితిమీరి పోతున్నావ్.... మీబావ ఎంతో మంచివారు. లెండి భోజనాల్కి పదిగంటలవవస్తోంది" అంటూ సీత వంటింట్లోకి నడిచింది.

కామేశం, జానకి చిరునవ్వులతో సీత వెనకాలే అడుగులేశారు.

ప్రక్కింటి రేడియో, "గృహమేందా స్వర్గసీమా...." అంటూ గొంతెత్తి పాడుతున్నది.

నమస్తే!

## "మేకురా"

మా S.S.L.C. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ జరుగుతున్నాయి. కాళిదాసు కవి రచనలను జ్ఞాపక ముంచుకొనేందుకు "మేకురా" అనే పదాన్ని ఏర్పరచుకొన్నాము. "మేకురా" అంటే మేఘ సందేశము, కుమారా సంభవము, రాఘ వాభ్యుదయము. అనాళ మా తెలుగు పరీక్షలో కాళిదాసు రచించిన గ్రంథములు ఏవి? అనే ప్రశ్న పడ్డది. మాలో 'మేకురా' పదం జ్ఞాపకమున్న వాళ్ళందరూ చకచకా రాసేశారు. కాని పాపం! మా సుబ్బారావుకి మాత్రం ఆ కోడ్‌వర్డు ఎంత గింజుకున్నా జ్ఞాపకం రాలేదు గామోలు, మిగిలిన ప్రశ్నలు రాసి వెర్రి మొఖం పెట్టుకొని దిక్కులు చూస్తున్నాడు. నేను మా సుబ్బారావు పరిస్థితి గ్రహించాను. కాని మా సుబ్బారావుకెలా చెప్పడం? ఎగ్జామినరు ఇటూ అటూ చూస్తూ తిరుగుతున్నాడు. కాని మా సుబ్బారావు అదృష్టం బాగుండటం వలన ఒక మేకు వాడు కూర్చున్న కుర్చీలోంచి కొంచెం బయటకి వచ్చిఉన్నది, నాకంట బడింది. తటాలున నా బుఱ్ఱలో ఆలోచన ప్రవేశించింది. వెంటనే "మేకురా" అని అన్నాను. 'మేకురా' అన్నమాట వినగానే సుబ్బారావుగాడి మొఖం చేటంతయింది. ఆ ప్రశ్నకి కూడా టకటకా జవాబు రాసేసాడు. ఇంతలో ఎగ్జామినరు వచ్చి "ఏమిటయింది" అని అడిగాడు. "అబ్బే, ఏంలేదు సార్! మేకు గుచ్చుకుంటుందేమోనని చెప్పాను." అని మేకు వేపు చూపించాను.

"దిక్కులు చూడకుండా పేపరు రాసుకొండి" అని ఎగ్జామినరు బయటకి వెళ్ళిపోయాడు.

ఎగ్జామినేషన్ హాలు బయటికి వచ్చిన తరువాత మా సుబ్బారావు నే చెప్పినందుకు నన్నభినందించక కుర్చీలోని మేకుకు అభినందించాడు.

రామవరపు గణేశ్వర రావు.

★